స్ఫూర్తిప్రదాత వాజ్‌పేయి : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

కాచిగూడ: అఖండ భారతావని అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి చెందాలని, ప్రతి పేదోడికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలని కలలు కంటూ తన జీవితాన్నే దేశం కోసం త్యాగం చేసిన గొప్ప నాయకుడు.. నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం బర్కత్‌పురాలోని పార్టీ నగర కార్యాలయంలో జరిగిన అటల్ బిహారీ వాజ్‌పేయి 99వ జయంతి కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అటల్‌జీ అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... వాజ్‌పేయి సుదీర్ఘకాలం లోక్‌సభ సభ్యులుగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, పలు మార్లు కేంద్ర మంత్రిగా, ప్రధాన మంత్రిగా పనిచేసి, భారతరత్న అవార్డు పొందారన్నారు. ఆయన భారత ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని, ప్రతి పల్లెటూరుకు మంచి రోడ్లు ఉన్నాయంటే అది వాజ్‌పేయి చలువేనన్నారు. పల్లె నుంచి ఢిల్లీ దాకా బాగుండాలనే విధంగా పనిచేశారన్నారు. బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్, నేతలు ఎడెల్లి అజయ్ కుమార్, సి.వినోద్ యాదవ్, సి.నందకిషోర్ యాదవ్, ఎ.సూర్యప్రకాష్ సింగ్, శ్యామ్‌రావు, ఎం.బి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం



డీడీ కాలనీలోని వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ

అంబర్‌పేట్: దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం అని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. సోమవారం వాజ్‌పేయి జయంతి సందర్భంగా డీడీ కాలనీలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ... దేశాభివృద్ధికి వాజ్‌పేయి ఎనలేని కృషి చేశారన్నారు. బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్‌రావు, మాజీ మంత్రి కృష్ణయాదవ్, నాయకులు చుక్కజగన్, అజయ్‌కుమార్, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంబర్‌పేట డివిజన్ పటేల్‌నగర్ చౌరస్తాలో డివిజన్ అధ్యక్షుడు నాగభూషణం చారి ఆధ్వర్యంలో వాజ్‌పేయి జయంతి జరిగింది. బీజేపీ నాయకులు భిక్షపతి, పత్తి అనిల్, నవీన్‌రెడ్డి, కృష్ణ ముదిరాజ్, యాదగిరి, మైలారం రాజు తదితరులు పాల్గొన్నారు.



అంబర్‌పేట పటేల్‌నగర్‌లో...

అటల్‌జీ బాటలోనే మోదీ ప్రభుత్వం

కాచిగూడ: దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి బాటలోనే ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం నడుస్తోందని అటల్ బిహారీ వాజ్‌పేయి ఫౌండేషన్ చైర్‌పర్సన్, కేంద్ర మంత్రి భార్య జి.కావ్యాకిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం వాజ్‌పేయి జయంతి సందర్భంగా బర్కత్‌పురలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి మహిళలకు పంపిణీ చేశారు. మహిళా ప్రతినిధులు కో ఆర్డినేటర్ నీరజ నేత, సంఘ సేవకురాలు శ్రావ్యారెడ్డి పాల్గొన్నారు.



బర్కత్‌పురలోకేక్ కట్ చేస్తున్న కావ్య కిషన్‌రెడ్డి

కాచిగూడలో...

కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ స్వీపర్స్‌కు పండ్లు పంపిణీ చేశారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ నేతలు సుభాష్ పటేల్, నర్సింగ్‌రావు, మల్లికార్జున్, లావణ్య, లక్ష్మపురి సత్యనారాయణ, బి.భీమ్‌రాజ్, రాము, ఆర్. సంతోష్, ఎస్.రవియాదవ్, ఓంప్రకాష్, బాలప్రసాద్, సూరి, తదితరులు పాల్గొన్నారు.



కాచిగూడలో పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్

ఫీవర్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



ఫీవర్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

నల్లకుంట: దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా నల్లకుంట ఫీవర్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి రోగులకు పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. బీజేపీ సీనియర్ నాయకుడు, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతం రావు, కార్పొరేటర్ వై. అమృత, బీజేపీ ఓబీసీ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఫీవర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. పార్టీ నగర నాయకుడు ఎం.మధుయాదవ్, బీజేపీ ఎస్సీ మోర్చా అంబర్‌పేట కన్వీనర్ మంగి శివ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కేజే బాబు, ఎం.మురళీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన క్రిస్మస్ సంబురం

- పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- కేక్‌లు కట్‌చేసి సంబరాలు చేసుకున్న క్రైస్తవులు
- ప్రార్థనల్లో పాల్గొన్న ప్రముఖులు



కుత్‌బిగూడలోని చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

కాచిగూడ: శాంతి, ప్రేమకు ఏసుక్రీస్తు ప్రతీక అని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. సోమవారం కాచిగూడ డివిజన్ కుత్‌బిగూడ, బౌడిచౌడీలలోని చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి, పాస్టర్లను సన్మానించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

బడిచౌడిలోని చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో సీనియర్ కాంగ్రెస్ నేత, జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు పాల్గొని కేక్ చేశారు. అనంతరం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వారికి ప్లమ్ కేకులను పంపిణీ చేశారు.



బడిచౌడిలోని చర్చిలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత దిడ్డి రాంబాబు

హెబ్రోన్ చర్చిలో నందడిగా క్రిస్మస్ ..



ప్రసంగిస్తున్న బ్రదర్ చౌహాన్, బ్రదర్ ఓబెద్ జాన్

చిక్కడపల్లి: గోల్కొండ క్రాస్ రోడ్డులో ఎంతో ప్రాచుర్యం పొందిన ఆధ్యాత్మిక కేంద్రం హెబ్రోన్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చర్చి సొసైటీ చైర్మన్ జోసెఫ్ కురియన్, ప్రధాన కార్యదర్శి ఆర్.పీటరాచారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వేల సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఏసు బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిచేలా ఏసు క్రీస్తు మార్గనిర్దేశం చేశారని పేర్కొన్నారు. బైబిల్‌లోని వ్యాఖ్యోపదేశం చేశారు. కార్యక్రమంలో బ్రదర్ ఓబెద్ జాన్, బ్రదర్ వరుణ్, చర్చ్ విశ్వాసులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

క్రిస్మస్ కానుకల పంపిణీ

అంబర్‌పేట్: క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం అంబర్‌పేట నియోజకవర్గ వ్యాప్తంగా చర్చిల్లో క్రిస్మస్ ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. అంబర్‌పేట్‌లోని సీపీఎల్ చర్చి, జాషువా చర్చిలలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హాజరై క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. అంబర్‌పేట్, గోల్నాక చర్చిలలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు మాజీ ఎంపీ వి.హనుమంతురావు, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు.



అంబర్‌పేటలో క్రిస్మస్ కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేష్



గోల్నాకలో మాజీ ఎంపీ హనుమంతరావు

ఆరు గ్యారంటీల అమలుకు కృషిచేయాలి



క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న వీహెచ్, కోదండరెడ్డి, కన్నా డేనియల్

చిక్కడపల్లి: నిత్యం లీడర్లు గాంధీభవన్ చుట్టూ తిరగడం కాదు ప్రజల్లో ఉండి ఆరు గ్యారంటీల అమలుకు పనిచేయాలని, అర్హులు సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని మాజీ ఎంపీ వి.హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు హితవు పలికారు. సోమవారం ముషీరాబాద్ గాంధీనగర్ వై జంక్షన్ వద్ద నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎస్. కృపారావు కుమారుడు కన్నా డేనియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో వీహెచ్ పాల్గొని మాట్లాడారు. ఈ నెల 28 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు రాష్ట్రంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆ సమయంలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వినతిపత్రాలు, దరఖాస్తులను స్వీకరించాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో సీఎం ఆదేశించారని గుర్తు చేశారు. క్రిస్మస్ శుభసమయం ముందు రోజు సీఎం ఈ సమావేశం నిర్వహించి ప్రకటించారన్నారు. రెండు రోజులు ముందుగానే దరఖాస్తులు ఇస్తారని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్యన ఉండి ఈ ఆరు గ్యారంటీలు విజయవంతంగా అమలు చేయించేందుకు ప్రభుత్వ అధికారులకు సహకరించాలని కోరారు. ప్రజలవద్దకు వెళ్తేనే కాంగ్రెస్ కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఏఐసీసీ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎం.కోదండరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 రోజులు అయిందని సలహాలు, సూచనలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేత కేటీఆర్ ప్రభుత్వానికి పోటీ కార్యక్రమాలు నిర్వహించడం సబబు కాదని సూచించారు. యువజన కాంగ్రెస్ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ యాదవ్, కన్నా డేనియల్ పాల్గొన్నారు.

బీజేపీ సర్కారు కుట్రలను తిప్పికొట్టాలి



సుందరయ్య పార్కు వద్ద మనుధర్మ శాస్త్రం ప్రతులను దహనం చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఆర్ఎస్ఎస్ రిమోట్ కంట్రోల్‌తో పని చేస్తున్న బీజేపీ సర్కార్ రాజ్యాంగ రద్దుకు చేస్తున్న కుట్రను తిప్పికొట్టాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు పిలుపునిచ్చారు. మనుషుల మధ్య ద్వేషాన్ని నింపి అనైక్యతను సృష్టించిన మనుస్మృతి భావాలను వ్యతిరేకించాలన్నారు. సోమవారం సుందరయ్య పార్కు వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో మనుస్మృతి గ్రంథం ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా స్కైలాబ్ బాబు మాట్లాడుతూ... ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మన దేశంలో సామాజిక అసమానతలను మనుధర్మ శాస్త్రం సృష్టించిందన్నారు. దేశంలో నూటికి 90 శాతం మందికి చదువు, సంపదలు దూరం చేసి కేవలం పది శాతం మంది కోసం మెజార్టీ ప్రజలను బానిసలుగా మార్చిందని విమర్శించారు. మనువాదాన్ని ఈ దేశం మట్టిలోనే పాతరేయాలని పిలుపునిచ్చారు. బ్రాహ్మణ ఆధిపత్యాన్ని కాపాడడానికి దోపిడి వ్యవస్థ రక్షణకై పుట్టిందే మనువాదం అని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు ఎస్.బాలు, బి.సుబ్బారావు, జి.రాములు, పవన్, చెన్నయ్య, పి.వెంకన్న, లక్ష్మి, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

వేద పండితులకు నిత్యావసరాల పంపిణీ

- రాజకీయాల్లో విలువలు పాటించిన మహానేత వాజ్‌పేయి



చిక్కడపల్లి: విలువలతో కూడిన రాజకీయాలు చేసిన గొప్ప వ్యక్తి అటల్ బిహారీ వాజ్‌పేయి అని వక్తలు అన్నారు. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని లక్ష్మీగణపతి ఆలయంలో పూజారులకు నిత్యావసర సరుకులను బీజేపీ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు చిన్న (విజయ్), జి.శ్రీకాంత్, ఐ.సురేశ్‌కుమార్, ఎన్.సత్తిరెడ్డి, ఆలయ అర్చకులు జగన్మోహనాచార్యులు, రమణ, భవానందశర్మ, గోపాలాచార్యులు పాల్గొన్నారు.

సోచ్ నుంచి రెడ్ డాట్ కలెక్షన్

సాక్షి, సిటీబ్యూరో: సంప్రదాయ ఎత్నిక్ వేర్‌కు పేరొందిన దుస్తుల సోచ్ బ్రాండ్... రెడ్ డాట్ సేల్ పేరిట సరికొత్త కలెక్షన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సంస్థ ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు. వింటర్ సీజన్ స్పెషల్‌గా చీరలు, సల్వార్ సూట్లు, కుర్తాలు, కుర్తా సెట్‌లు, డ్రెస్ మెటీరియల్స్, ట్యూనిక్స్ కఫ్తాన్‌లతో సహా ఈవెనింగ్, అకేషనల్ వేర్ తదితర దుస్తులు ఈ కలెక్షన్‌లో ఉన్నాయని, నగరంలోని తమ అన్ని స్టోర్స్‌లో ఇవి అందుబాటులో ఉన్నాయన్నారు.

ఇఫ్లూలో ఉద్యోగాలను భర్తీ చేయండి

ఉస్మానియా యూనివర్సిటీ: ద ఇంగ్లిష్ అండ్ ఫారెన్ లాంగ్వేస్ సెంట్రల్ యూనివర్సిటీ (ఇఫ్లూ)లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారులను కోరారు. ఖాళీగా ఉన్న నాన్‌టీచింగ్ 93 (బోధనేతర ఉద్యోగాలు) పోస్టులకు ఆరు నెలల క్రితం నోటిఫికేషన్లు జారీ కాగా వందలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఇంత వరకు ఉద్యోగాల భర్తీకి రాత పరీక్ష, ఇంటర్వ్యూలు చేపట్టక పోవడంతో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

ముషీరాబాద్‌లో ఘనంగా వాజ్‌పేయి జయంతి



ముషీరాబాద్‌లో ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్..



రాంనగర్‌లో దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందగిరి నర్సింహా...

ముషీరాబాద్: దివంగత ప్రధాని వాజ్‌పేయి జయంతిని ముషీరాబాద్, భోలక్‌పూర్‌లో ఘనంగా నిర్వహించారు. ముషీరాబాద్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్ హాజరై వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సదానంద్‌ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు జమాల్‌పురి నందు, బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ నవీన్‌గౌడ్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బద్రీనారాయణ, కంచికుమార్, నేతలు సత్యనారాయణ, రాజు, ఆర్.విశ్వం, అజయ్‌గుప్తా పాల్గొన్నారు.

భోలక్‌పూర్‌లో...

భోలక్‌పూర్‌లో దళిత మోర్చా మహంకాళీ జిల్లా ఉపాధ్యక్షులు ఇ.కృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూసరాజు హాజరై వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందగిరి నర్సింహ, బీజేపీ నాయకులు చంద్రమోహన్, భోలక్‌పూర్ డివిజన్ దళిత మోర్చా అధ్యక్షులు ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్‌లో...

రాంనగర్‌లో అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ దళిత మోర్చా మహంకాళీ జిల్లా ఉపాధ్యక్షులు ఇ.కృష్ణ, డివిజన్ అధ్యక్షులు రవికుమార్, నాయకులు భాస్కర్‌గౌడ్, నిత్యానంద్ పాల్గొన్నారు.

ప్రజల్లో శాస్త్రీయపరంగా ఆలోచనలు పెంచాలి



మాట్లాడుతూ బీఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్లో శాస్త్రీయ ఆలోచన పెంచేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని బీఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ కోరారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నల్లా సూర్యప్రకాష్ మాట్లాడుతూ... మనిషిని మనిషిగా చూడని మనుస్మృతిని 96 ఏళ్ల క్రితమే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దహనం చేశారని గుర్తు చేశారు. మనుస్మృతి మహిళలు చదువుకోకూడదు, బలహీన వర్గాల వారికి అధికారం, సంపద ఉండకూడదని భావించిందని అన్నారు. మూఢనమ్మకాలతో కూడిన కుల వ్యవస్థను నిర్మాణం చేసే మనుస్మృతి అవశేషాలు ఇంకా వివిధ రూపాల్లో కనిపిస్తున్నాయన్నారు. సీపీఎం సీనియర్ నాయకులు జి.రాములు, బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్, కె.పర్వతాలు, బి.భిక్షమయ్య, ఉపేందర్‌రెడ్డి, ఎస్.సిద్ధి రాములు, పి.రాంబాబు, సబ్బని లత, ధనలక్ష్మి, వడ్ల సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కమల డ్యాన్స్ అకాడమీ 5వ వార్షికోత్సవం సోమవారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అకాడమీ విద్యార్థులు అన్నమయ్య, రామదాసు కీర్తనలపై ప్రదర్శించిన పలు సంస్కృతిక నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా కమల డ్యాన్స్ అకాడమీ డైరెక్టర్ దాసరి సురేఖ మాట్లాడుతూ... తమ అకాడమీ విద్యార్థులు తిరుపతి, జోగులాంబ తదితర ప్రముఖమైన దేవాలయాల్లో ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు పిప్పళ్ల ప్రసాద్, త్రినాథరావు, కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.

మనుస్మృతి ప్రతుల దహనం



మనుస్మృతి ప్రతులను దహనం చేస్తున్న చెరుకు రాంచందర్, జేఏసీ నేతలు

కవాడిగూడ: మనుషుల మధ్య ద్వేషాన్ని నింపి కులమతాల పేరుతో భారతీయులను మనుధర్మ శాస్త్రం విడగొట్టిందని ఇలాంటి చర్యలను ప్రతిఘటించాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు సుధాకర్ పిలుపునిచ్చారు. సోమవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ మాట్లాడుతూ... ఆర్ఎస్ఎస్ రిమోట్ కంట్రోల్‌తో పనిచేస్తున్న కేంద్ర బీజేపీ సర్కార్ రాజ్యాంగం రద్దుకోసం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. జేఏసీ కో కన్వీనర్ మద్దెల ప్రభాకర్, వర్కింగ్ చైర్మన్ సత్యనారాయణ, నేతలు నిరుడు మల్లేష్, నేతలు కాశీనాథ్, కనకయ్య, యాదగిరి, స్వామిదాస్, బ్యాగరి ఆదాం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ‘స్వరమాధురి’ రజతోత్సవాలు



సంగీత కార్యక్రమాలు నిర్వహించిన చిన్నారులతో శుత్రకీర్తి, జ్యోతిశరత్, అహల్య తదితరులు

చిక్కడపల్లి: స్వరమాధురి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ మ్యూజిక్ సంస్థ రజతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు త్యాగరాయ గానసభలో జరిగిన కార్యక్రమంలో సంస్థ విద్యార్థులు వాగ్గేయకారులు తాళ్లపాక అన్నమాచార్య, త్యాగరాజు, శామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితార్‌ల కీర్తనలను మధురంగా ఆలపించి శ్రోతలను రంజింప చేశారు. సంస్థ వ్యవస్థాపకురాలు, గాయని చెన్నాప్రగడ అహల్యతో పాటు పలువురు ఆలపించిన కీర్తనలు గానసభలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకువచ్చాయి. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నృత్యవిభాగం హెడ్ డాక్టర్ శుత్రకీర్తి జొన్నలగడ్డ మాట్లాడుతూ... సంగీతం అభ్యాసంతో విద్యార్థుల్లో ఏకాగ్రత అలవడుతుందన్నారు. శాస్త్రీయ సంగీతం పట్ల చిన్నారులను ఆకర్షితులను చేసి వారికి సంగీతంలో శిక్షణ ఇప్పించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు చెన్నాప్రగడ శిరీష్‌కుమార్, చెన్నాప్రగడ అహల్య, స్పిరిచువల్ ఆరేటర్, టీవీ ప్రెజెంటర్ జ్యోతి శరత్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

రామ మందిర అక్షితల ఊరేగింపు



చిక్కడపల్లి: అయోధ్య రామ మందిరంలో ప్రాణప్రతిష్ఠ పూజిత అక్షింతల ఊరేగింపు కార్యక్రమాన్ని సోమవారం బీజేవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గాంధీనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు రత్నసాయిచంద్, సీనియర్ బీజేపీ నేతలు శ్రీకాంత్, చిన్న, ఉమేష్, ఆకుల సురేందర్, నర్సింహా, సంఘపరివార్, కార్యకర్తలు వెంకటరమణ, రామారావు, రాజేశ్వర్ రావు, సాయి, ఆదిత్య, శివరతన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిగా ఓబీసీని నియమించండి

ఉస్మానియా యూనివర్సిటీ: టీపీసీసీ అధ్యక్షుడిగా ఓబీసీ నేతను నియమించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. సోమవారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్‌గాంధీకి మెయిల్ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. తెలంగాణలో 55 శాతం పైగా ఉన్న ఓబీసీలకు అధ్యక్ష పదవి ఇవ్వడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందన్నారు. సీఎంగా రెడ్డిని, డిప్యూటీ సీఎంగా ఎస్సీని నియమించిన కాంగ్రెస్ అధిష్ఠానం పార్టీ అధ్యక్షుడిగా ఓబీసీని నియమించాలన్నారు.